క్లుప్తంగా

గుట్టుగా వేలం పాట

బూర్గంపాడు: సారపాక సంత వేలం పాటను గ్రామపంచాయతీ అధికారులు అత్యంత గుట్టు చప్పుడు కాకుండా నిర్వహించారు. సంత వేలం పాటకు సంబంధించి ఎలాంటి ప్రతిక ప్రకటనలు కాని, ముందస్తు సమాచారం ఇవ్వకుండా గుట్టు చప్పుడు కాకుండా నిర్వహించారనే ప్రచారం సారపాకలో చర్చనీయాంశంగా మారింది. ఎక్కువ ధరకు వేలం పాట పోకుండా అధికారులు, వేలంపాట దక్కించుకున్న కాంట్రాక్టర్ కుమ్మక్కయారనే విమర్శలు వినిపిస్తున్నాయి. కనీసం ప్రజాప్రతినిధులకు కూడా సమాచారమివ్వకుండా గుట్టుగా వేలం పాట నిర్వహించటం వెనుక అంతర్యమేమిటనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. సంత వేలం పాట నిర్వహణపై ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని సంత వేలం పాటను రద్దు చేసి మళ్లీ వేలం పాట నిర్వహించాలని కొందరు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌కు, డీపీఓకు ఫిర్యాదు చేస్తామని కొందరు.

వేటు అప్రజాస్వామికం

అశ్వాపురం: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యత్వం కుట్ర పూరితంగా రద్దు చేయడం అప్రజాస్వామికమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య, సీనియర్ నాయకుడు గాదె కేశవరెడ్డి అన్నారు. శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో సర్పంచ్ బట్టా సత్యనారాయణ, బీసీ సెల్ అధ్యక్షుడు వెంకటరమణ, కాకా రాములు, సురేష్, చెంచల రాము, మోసిన్, పాయం భద్రయ్య, కొండబత్తుల ఉపేందర్, రాములు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ జల దినోత్సవం

దుమ్ముగూడెం: సీతారాంపురంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఐటీసీ ఎంఎస్‌కే సౌజన్యంతో ప్రపంచ జల దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. పిల్లలకు వ్యాసరచన, డ్రాయింగ్, క్విజ్ పోటీలను నిర్వహించారు. అనంతరం విజేతలైన పిల్లలందరికీ బహుమతులు అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వరప్రసాద్ మాట్లాడారు. పాఠశాలకు డైనింగ్ హాల్ శాంక్షన్ చేసిన ఐటీసీ ఎంఎస్‌కే సేవలను కొనియాడారు. ఐటీసీఎం ఎస్‌కే వాష్ ఐ ప్రతినిధులు వెంకట్, నవీన్, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, వీరప్రసాద్ పాల్గొన్నారు.

వృద్ధురాలికి చేయూత..

అశ్వాపురం: మండల పరిధిలోని మొండికుంట గ్రామంలో రహదారిపై ఎటు వెళ్లాలో తెలియక దిక్కుతోచని స్థితిలో రోడ్డుపై వచ్చి పోయే వాహనాలు ఆపుతూ.. నా పేరు లచ్చవ్వ అని మణుగూరు వెళ్లాలని కన్నీటితో చెప్తూ ఉంది ఓ వృద్ధురాలు. రాత్రి చీకటి సమయంలో ఎటు వెళ్లాలో తెలియని స్థితిలో ఉన్న వృద్ధురాలిని గమనించిన మొండికుంట ఉపసర్పంచ్ మేడవరపు సుధీర్, ట్రిబుల్ ఆర్ హోటల్ యజమాని రామగిరి భాస్కర్‌లు వృద్ధురాలిని మండలంలోని జగ్గారం ఆరీఫా–రోష్నీ వృద్ధాశ్రమం నిర్వాహకురాలితో మాట్లాడి ఆటోలో వృద్ధురాలిని వృద్ధాశ్రమానికి తరలించారు.

నేలరాలిన మామిడి

అశ్వాపురం: మండలంలో శుక్రవారం రాత్రి గాలి వాన బీభత్సానికి మామిడితోటల్లో చెట్లపై కాయలు నేలరాలాయి. బీజీకొత్తూరు, తుమ్మలచెరువు, రామచంద్రాపురం, గొందిగూడెం, అశ్వాపురం, జగ్గారంతో పాటు పలు గ్రామాల్లో మామిడిచెట్లపై కాయలు మొత్తం నేలరాలాయి. మామిడి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఉద్యాన పంటలైన మామిడి, బొప్పాయి, కూరగాయలకు కూడా ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని రైతులు కోరుతున్నారు. బీజీకొత్తూరులో మామిడి తోటలను శనివారం తెలంగాణ జన సమితి జిల్లా కార్యదర్శి కరుణాకర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు సురకంటి ప్రభాకర్‌రెడ్డి సందర్శించి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

సమ్మేళనానికి అభిమానులు

దుమ్ముగూడెం: భద్రాచలం పట్టణంలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి మండలం నుంచి జెడ్పీటీసీ తెల్లం సీతమ్మ ఆధ్వర్యంలో అభిమానులు భారీగా తరలివెళ్లారు. మండలం నుంచి ముగ్గురు ఎంపీటీసీలతో పాటు పలువురు సర్పంచ్‌లు కలిసి పొంగులేటి, డాక్టర్ తెల్లం వెంకట్రావు అభిమానులు సమ్మేళనానికి తరలివెళ్లారు. బీఆర్ఎస్ నాయకులు ఆత్మీయసమ్మేళనానికి వెళ్లకుండా ఆపేందుకు ప్రయత్నించినప్పటికీ మండలం నుంచి దాదాపు వెయ్యి మంది వరకు పొంగులేటి, తెల్లం వెంకట్రావు అభిమానులు సమ్మేళనంలో పాల్గొనడం కొసమెరుపు.

సెంటర్ ఏర్పాటు చేయాలి

దుమ్ముగూడెం: దుమ్ముగూడెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షా కేంద్రం ఏర్పాటు చేయాలని గ్రామస్తులు, విద్యాకమిటీ శనివారం యంతఈఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. దుమ్ముగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రతి ఏడాదీ ఏర్పాటు చేసే పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని తొలగించడం వల్ల గ్రామంలో కస్తూర్బా, స్థానిక పిల్లలు ఇతర ప్రాంతాలకు వెళ్లి పరీక్ష రాయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచ్ మడి రాజేష్, సభ్యులు హుస్సేన్ అహ్మద్, రాంబాబు, నరసింహారావు, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అరచేతిలో హోటళ్లు..

- విస్తృతంగా హోం డెలివరీ యాప్స్
- క్రమంగా పెరుగుతున్న ఆర్డర్లు
- పట్టణ, గ్రామీణ ప్రాంతాలకూ చేరిన ట్రెండ్
- ఉపాధి పొందుతున్న యువత





బూర్గంపాడు: జోరుగా వాన కురుస్తుంది.. బిర్యానీ తినాలనిపించింది..బయటకు వెళ్లాలంటే వర్షం.. ఎలా అని ఆలోచించాల్సిన పనిలేదిప్పుడు. చేతిలో సెల్‌ఫోన్ ఉండి అందులో ఫుడ్ డెలివరీ యాప్స్ ఉంటే చాలు వెంటనే ఆర్డర్ చేసుకోవచ్చు. ఫోన్ నుంచి ఆన్‌లైన్‌లో పేమెంట్ చేయవచ్చు. లేకుంటే ఆర్డర్ బాయ్‌కి డబ్బులు చెల్లించవచ్చు. అనుకోకుండా చుట్టాలో, స్నేహితులో ఇంటికి వచ్చారనుకొండి ఏ మాత్రం టెన్సన్ పడాల్సిన పనిలేదు. వారు ఫ్రెషప్ అయ్యే సరికి వేడివేడిగా వారికి మనం ఆర్డర్ చేసిన ఆహారం అందించవచ్చు. ఎండ, వాన, చలి ఏ సమయంలోనైనా ఫుడ్ డెలివరీ యాప్స్‌తో మనకు ఇష్టమైన ఆహారాన్ని ఆర్డర్ చేసుకుని ఇంట్లోనే ఆస్వాదిస్తూ ఆరగించవచ్చు. గతంలో నగరాలు, పట్టణాలపై పరిమితమైన ఫుడ్ డెలివరీ యాప్స్ సేవలు ఇప్పుడు పట్టణాలకు సమీపంలోని గ్రామాలకు కూడా విస్తరిస్తున్నాయి.

ఆధ్యాత్మిక కేంద్రమైన భద్రాచలంలోని హోటళ్లు, బేకరీల నుంచి ఇప్పుడు ఫుడ్ డెలివరీ యాప్స్‌తో సారపాక, ఐటీసీ, తాళ్లగొమ్మూరు, కోయగూడెం, నాగినేనిప్రోలు, రెడ్డిపాలెం, బూర్గంపాడు ప్రాంతాలకు ఫుడ్ డెలివరీ అందుతుంది. ప్రస్తుతం భద్రాచలం, సారపాకలలోని హోటళ్లు, బేకరీల నుంచి పరిసర గ్రామాలకు స్విగ్గి, జొమాటో ఫుడ్ డెలివరీ యాప్‌ల నుంచి సేవలు అందుతున్నాయి. బిర్యానీ, స్నాక్స్, చికెన్, మటన్, ఫిష్ తదితర మాంసాహార వంటకాలు ఆర్డర్ చేసిన అరగంటకే వేడివేడిగా అందుబాటులోకి వస్తున్నాయి.

సండే స్పెషల్

స్మార్ట్‌ఫోన్‌లో ప్లేస్టోర్ నుంచి స్విగ్గి, జొమాటో ఫుడ్ డెలివరీ యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవాలి. తొలిసారి యాప్‌లను వినియోగిస్తే ఫుడ్ బిల్లులో ఆఫర్‌లు కూడా వర్తిస్తాయి. అదేవిధంగా పండుగలకు, ఓపెనింగ్‌లకు కూడా కొన్ని హోటళ్ల ఆర్డర్లపై ఆఫర్లను ప్రకటిస్తాయి. ఫుడ్ డెలివరీ యాప్‌లతో సేవలందించేందుకు స్థానిక యువతకు కూడా ఉపాధి లభిస్తుంది. సొంత పనులు చేసుకుంటునే చాలామంది యువకులు పార్ట్ టైమ్ జాబ్‌గా ఫుడ్ డెలివరీ బాయ్స్‌గా పనిచేస్తున్నారు. ఉద్యోగం లేకుండా ఖాళీగా ఉంటున్న యువకులు, చదువుకుంటున్న యువకులు కూడా ఈ యాప్‌ల నుంచి సేవలను అందిస్తు ఉపాధిపొందుతున్నారు. పగటిపూట రోజువారీ పనులు చేసుకునే చాలామంది.. సాయంత్రం 6గంటల నుంచి రాత్రి 10గంటల వరకు ఆర్డర్‌లను హోమ్ డెలివరీ చేస్తు ఉపాధి పొందుతున్నారు. ఫుడ్ డెలివరీ చేసే దూరం, ఫుడ్ పరిమాణాన్ని బట్టి బాయ్స్‌కు వేతనాన్ని అయా సంస్థలు అందిస్తాయి. ఫుడ్ డెలివరీ యాప్‌లతో అటు వినియోగదారులకు, ఇటు హోటళ్లు, బేకరీల నిర్వహకులకు కూడా సౌకర్యవంతంగా ఉంది. ఈ ఫుడ్ డెలివరీ సిస్టమ్‌తో స్థానికంగా చాలామంది యువతకు ఉపాధి లభిస్తుంది. కొన్నేళ్లుగా హైదరాబాద్, వరంగల్, ఖమ్మం వంటి నగరాలపై పరిమితమైన ఈ యాప్‌లు ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరించి సేవలను అందిస్తున్నాయి.

ఫుడ్ ఆర్డర్‌తో ఈజీగా ఉంది



మనకు కావాల్సింది తినాలనుకున్నప్పుడు బయటకు వెళ్లకుండా ఇంట్లోనే ఉండి ఫుడ్ ఆర్డర్ చేసుకోవటం ఈజీగా ఉంది. మనం ఆర్డర్ చేసిన అరగంట వ్యవధిలోనే ఫుడ్ ఇంటికి వస్తుంది. కొన్ని తప్పని పరిస్థితుల్లో మన ఆకలి తీర్చేందుకు ఆన్‌లైన్‌లో ఫుడ్ ఆర్డర్ చేయటం సులభమైంది. గ్రామీణ ప్రాంతాలలో కూడా స్విగ్గీ, జొమోటో వంటి సంస్థలు మనకు కావాల్సిన ఫుడ్‌ను ఇంటికే తీసుకువస్తున్నాయి.

– వై శివారెడ్డి, రెడ్డిపాలెం

బంధువులొస్తే భయం లేదు



మనం పని ఒత్తిడిలో ఉన్నప్పుడు ఫ్రెండ్స్, బంధువులు ఇంటికి వస్తే వారికి అప్పటికప్పుడు వండి పెట్టలేము. వాళ్ల ఫ్రెష్ అయ్యేసరికి మనం ఆన్‌లైన్‌లో ఫుడ్ ఆర్డర్ పెడితే అరగంటలోపే ఫుడ్ ఇంటికి వస్తుంది. స్విగ్గీ, జొమోటో వంటి సంస్థలు అన్నిరకాల ఫుడ్ ఐటమ్స్‌ను మనం ఆర్డర్ చేసుకున్న దానిని బట్టి ఇంటికి పంపిస్తున్నారు. ఈ సేవలు చాలా బాగున్నాయి.

– రాజశేఖర్, సారపాక

ఏరియాకు పత్యేక గుర్తింపు



పీకేఓసీలో బొగ్గు ఉత్పత్తిని పరిశీలిస్తున్న డైరెక్టర్ వెంకటేశ్వరరెడ్డి

మణుగూరుటౌన్: సింగరేణిలో మణుగూరు ఏరియాకు ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని డైరెక్టర్ ప్రాజెక్టు ప్లానింగ్ జి.వెంకటేశ్వరరెడ్డి అన్నారు. శనివారం మణుగూరు ఏరియాలో పర్యటించిన ఆయన ఏరియా బొగ్గు ఉత్పత్తి ఉత్పాదతకకు సంబందించిన విషయాలను గురించి పరిశీలించారు. మానవ శక్తి, యాంత్రిక శక్తిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలన్నారు. పనిగంటలను 13.5గంటల నుంచి 16గంటలకు పెంచుకోవాలన్నారు. ప్రైవేటు కంపెనీల పనితీరుపై ఆయా ఉపరితల గనుల అధికారులు నిరంతర పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. మణుగూరు ఏరియా ఉత్పత్తి ఉత్పాదతకలో ముందు నిలుస్తుందన్నారు. దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ఏరియా జీఎం దుర్గం రాంచందర్, పీఓ పీకే ఓసీ లక్ష్మిపతిగౌడ్, ఏరియా ఇంజనీర్ ఎం నర్సిరెడ్డి, పీకేఓసీ–2 మేనేజర్ రాంబాబు, సర్వే అధికారి చిట్లా శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

హుండీ ఆదాయం రూ.లక్ష

మణుగూరురూరల్: మణుగూరు మున్సిపాలిటీలోని నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రిని పురస్కరించుకుని భక్తుల ద్వారా వచ్చిన హుండీ ఆదాయాన్ని శనివారం లెక్కించారు. హుండీల ద్వారా మొత్తం రూ.1,26,352ల ఆదాయం వచ్చినట్లు దేవాదాయశాఖ కొత్తగూడెం డివిజన్ అధికారి పి.బేల్ సింగ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణాధికారి సుదర్శన్, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

క్రీడల్లోనూ రాణించాలి

అశ్వాపురం: మారుమూల గిరిజన గ్రామాల యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని 141 బెటాలియన్ కమాండెంట్ ప్రశాంత్‌ధార్ సూచించారు. 141 బెటాలియన్ భద్రాచలం, అశ్వాపురం పోలీస్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో మండల పరిధిలోని మారుమూల గిరిజన గ్రామమైన వెంకటాపురం గ్రామంలో శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 250 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. స్థానిక యువతకు, వెంకటాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలకు క్రీడా సామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 141 బెటాలియన్ కమాండెంట్ ప్రశాంత్‌ధార్ మాట్లాడారు. క్యాంపుల నిర్వహణకు సమకరించిన సీఐ శ్రీనివాస్, ఎస్సైలు జితేందర్, సురేష్‌లను బెటాలియన్ అధికారులు అభినందించారు. కార్యక్రమంలో 141 బెటాలియన్ సెకండ్ కమాండెంట్ కమల్‌వీర్‌యాదవ్, అసిస్టెంట్ కమాండెంట్ హేమంత్‌కుమార్ శర్మ, రాజ్‌కుమార్, సీనియర్ మెడికల్ ఆఫీసర్ కల్పన, అశ్వాపురం సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐలు జితేందర్, సురేష్, సర్పంచ్ మడకం సాధు, ఎంపీటీసీ తాటి పూజిత, మాజీ ఎంపీటీసీ బొర్రా శ్రీను, స్థానికులు పాల్గొన్నారు.

బాధితుడికి చేయూత

అశ్వాపురం: మండల పరిధిలోని మొండికుంట గ్రామంలో ఈ నెల 24న సాయంత్రం గాలివాన బీభత్సానికి వర్షా శివశంకర్ పూరిల్లు కూలి నేల మట్టం కావడంతో శనివారం ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముత్తినేని సుజాత, ఎంపీటీసీ కమటం నరేష్, నెల్లిపాక పీఏసీఎస్ అధ్యక్షుడు తుక్కాని మధుసూదన్‌రెడ్డి, నాయకులు ముత్తినేని వాసు, వేములపల్లి రమేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సర్పంచ్ సహకారం..

పూరిల్లు కూలిన వర్షా శివశంకర్ కుటుంబానికి సర్పంచ్ మర్రి మల్లారెడ్డి రూ.3 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామ పంచాయతీ తరుపున కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని సమస్యను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు దృష్టికి తీసుకెళ్లి డబుల్‌బెడ్రూం ఇల్లు మంజూరు చేయిస్తామని సర్పంచ్ బాధిత కుటుంబానికి భరోసా కల్పించారు.

తలసేమియాను అరికట్టాలి

భద్రాచలంఅర్బన్: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్తనిధి కేంద్రాన్ని ప్రవాస భారతీయ వాసవీ సంఘం (యుఎస్‌ఏ) అధ్యక్షుడు పందిరి శ్రీనివాసరావు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా క్షయ వ్యాధితో బాధపడుతున్న 75మంది బాధితులకు శాకాహార కిట్లను అందించారు. ఈ సందర్భంగా డా.ఎస్.ఎల్ కాంతారావు మాట్లాడారు. అనంతరం కార్యక్రమంలో దేశంలో టీబీ నివారణ కార్యక్రమంలో సిల్వర్ మెడల్ వచ్చినందుకు టీబీ కంట్రోల్ అధికారి డా.జి.శ్రీనివాస్ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వై.సూర్యనారాయణ, జి.రాజారెడ్డి, చారుగుళ్ళ శ్రీనివసారావు, ఎస్ఎస్ఎం రామారావు, పి.దేశప్ప, గోళ్ళ భూపతిరావు, డా.వై.భాను ప్రసాద్, సిద్ధార్థ రెడ్డి, బి.వెంకట రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

సీఐ, ఎస్సైలకు సన్మానం

అశ్వారావుపేటరూరల్: స్థానిక సీఐ, ఎస్సైలకు శనివారం ఘనంగా సన్మానం చేశారు. మండలంలోని వినాయకపురం వద్ద ఉన్న చిలకలగండి ముత్యాలమ్మ తల్లి ఆలయం వద్ద జరిగిన జాతర ఉత్సవాల సందర్భంగా ఏలాంటి ఇబ్బందులూ రాకుండా భద్రత కల్పించడం పట్ల దేవస్థానం పాలక మండలి ఆధ్వర్యంలో సీఐ బాలకృష్ణ, ఎస్సై బి.రాజేశ్ కుమార్‌ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. జ్ఞాపికలను అందించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బిర్రం రమాదేవి, గ్రామస్తులు బిర్రం వెంకటేశ్వరరావు, లోకం సాంబశివరావు, ఉప్పల నాగు, నాగేంద్రరావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవడంలో విఫలం



లక్ష్మీపురంలో నష్టపోయిన బొప్పాయి రైతును పరామర్శిస్తున్న పొంగులేటి

బూర్గంపాడు: అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవటంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. లక్ష్మీపురం గ్రామంలో ఇటీవల కురిసిన అకాలవర్షాలకు నేలమట్టమైన యారం లక్ష్మీరెడ్డికి చెందిన బొప్పాయితోటను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రచార్భాటాలే తప్ప రైతులకు మేలు చేసిందేమి లేదన్నారు. అనంతరం లక్ష్మీపురం గ్రామంలోని కొనకంచి రాంబాబు కుమారుడు వినయ్‌కల్యాణ్ ఇటీవల మృతిచెందటంతో కుటుంబసభ్యులను పరామర్శించారు. రోడ్డుప్రమాదంలో గాయపడ్డ పాశం రమణారెడ్డిని పరామర్శించారు. అదేవిధంగా ఇటీవల వివాహం చేసుకున్న సంతోష్‌రెడ్డి,ప్రియదర్శిని దంపతులను, రామకృష్ణరెడ్డి, లిఖిత దంపతులను ఆశీర్వాదించారు.ఆయా కార్యక్రమాలలో మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, మాజీ డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, అశ్వాపురం ఎంపీపీ ముత్తినేని సుజాత, మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఖాళీలు భర్తీ చేయాలని ధర్నా



జీఎం కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఏఐటీయూసీ నేతలు

మణుగూరుటౌన్: మణుగూరు ఏరియాలోని సింగరేణి కాలరీస్ కంపెనీలో సర్ఫెస్ మజ్దూర్ పోస్టుల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శనివారం జీఎం కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈసందర్భంగా ఏఐటీయూసీ మణుగూరు ఏరియా బ్రాంచ్ కార్యదర్శి వై రాంగోపాల్ మాట్లాడుతూ.. మణుగూరు ఏరియాలో 200లకు పైగా జనరల్ మజ్దూర్లు ఏరియాలోని వివిధ గనుల్లో డిపార్టుమెంట్లలో డిప్యూటేషన్‌పై విధుఎలు నిర్వహిస్తున్నారన్నారు. వారందరినీ సర్ఫేస్ మజ్దూర్‌లుగా నియమించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నేతలు ఆవుల నాగరాజు, గంగాదర్‌రావు, కోడిరెక్కల శ్రీనివాసరావు, గుంపెన శ్రీనివాసరావు, ఆందోని రవికుమార్, గొప్ప సుదాకర్, ఆదేర్ల సురెందెర్, లింగమూర్తి, మన్నెం యోహన్, షకిల్ అహ్మద్, బొక్క శ్రీనులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కారించాలని..

భద్రాచలంటౌన్: తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించి ఆర్డీఓ రత్న కల్యాణికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షుడు బంధు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. పెన్షనర్లకు ప్రతి నెలా మొదటి వారంలోనే జీవన భృతిని చెల్లించి, పెన్షన్‌పై ఆదాయపు పన్నును రద్దు చేయాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగులకు మెడికల్ రీయంబర్స్‌మెంట్ రూ.5 లక్షలుగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ముందుగా అసోసియేషన్ కార్యాలయం నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేఎస్ఎల్‌వీ ప్రసాద్, మంగయ్య, నాగేశ్వరరావు, కృష్ణమూర్తి, సత్యనారాయణ, సుబ్బయ్య చౌదరి, పంపన సత్యనారాయణ, కోటేశ్వరరావు, నాగలక్ష్మి, మాదిరెడ్డి రామ్మోహన్‌రావు, సుబ్బారావు, శివప్రసాద్, రాజబాబు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నిత్య సాధనతో నైపుణ్యం



విజేతలకు బహుమతులు అందజేస్తున్న జీఎం

మణుగూరుటౌన్: నిత్య సాధనతో నైపుణ్యత పెరుగుతుందని ఏరియా జీఎం దుర్గం రాంచందర్ అన్నారు. శనివారం మణుగూరు ఏరియా వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సానపట్టిన కొద్ది పరికరం పదును తేలినట్లు సాధన చేసిన కొద్ది నైపుణ్యత మెరుగుపడుతుందన్నారు. క్రీడాకారులు నిత్యం సాధనతో నైపుణ్యతను పెంచుకోవాలన్నారు. క్రీడాకారులు శిక్షణకు అవసరం అయ్యే అన్ని రకాల సౌకర్యాలు, సహకారం అందేలా తగు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, ఏజీఎం సివిల్ డి.వెంకటేశ్వర్లు, డీజీఎం పర్సనల్ ఎస్.రమేష్, ప్రాజెక్టు మేనేజర్ ఎం.రాముడు, టీబీజీకేఎస్ బ్రాంచ్ ఉపాధ్యాక్షుడు వి.ప్రభాకర్‌రావు, వర్కుపీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ కార్యదర్శి వి.రామేశ్వరరావు, సీనియర్ పీఓ పీటీ అవినాష్, గుర్తింపుసంఘం నాయకులు వీరభద్రం, అబ్దుల్ రవూఫ్, స్పోర్ట్స్ సూపర్ వైజర్ జాన్‌వెస్లి, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ సాగర్, ఏరియా క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చింతగుప్పకు అవార్డు

దుమ్ముగూడెం: మండలంలోని చింతగుప్ప పంచాయతీకి ఉమెన్ ఫ్రెండ్లీ పంచాయతీ విభాగంలో జిల్లా స్థాయిలో మూడో బహుమతి రాగా.. జిల్లా కలెక్టర్ అనుదీప్ చేతుల మీదుగా అందజేశారు. సర్పంచ్ కట్టం కృష్ణ, కార్యదర్శి వెంకటేశ్వర్లును కలెక్టర్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. మండల అధికారులు ఎంపీడీఓ చంద్రమౌళి, ఎంపీఓ ముత్యాలరావులు అభినందనలు తెలిపారు.

దాడి హేయమైన చర్య

ములకలపల్లి: మచ్చ శ్రీనివాసరావుపై దాడి హేయమైన చర్య అని యాదవ సంఘం మండల అధ్యక్షుడు కొప్పుల రాంబాబు అన్నారు. మండలపరిధిలోని జగన్నాథపురంలో శనివారం జరిగిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. మచ్చ శ్రీనివాసరావు ఎదుగుదలనే చూసి ఓర్వలేక ఇలాంటి కుయుక్తులకు పాల్పడుతున్నారని అన్నారు. గుంట్రు ముత్తయ్య, మాదెబోయిన సత్యనారాయణ, ఇమ్మడి రామకృష్ణ, ముళ్లపూడి వీరయ్య, గుంట్రు సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

జ్వర సర్వే

మణుగూరురూరల్: మండల పరిధిలోని వలస ఆదివాసీ గిరిజన గ్రామమైన రేగులగండిలో మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్యసిబ్బంది శనివారం ఫీవర్ సర్వే నిర్వహించారు. జ్వరంతో బాధపడుతున్న వారిని పరీక్షించి.. రక్తనమూనాలను సేకరించి మందులు పంపిణీ చేశారు. గ్రామస్తులకు అవగాహన కల్పించారు. వైద్యసిబ్బంది రాంప్రసాద్, ఉమేష్, శారద పాల్గొన్నారు.

నేడు వైద్య శిబరం

అశ్వాపురం: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శ్రీ సురక్ష మల్టిస్పెషాలిటీ హాస్పిటల్ భద్రాచలం వారి ఆధ్వర్యంలో నేడు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆస్పత్రి మేనేజర్ మురళి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించే ఈ వైద్య శిబిరంలో గైనకాలజిస్ట్ డాక్టర్ సూరపనేని శ్రీక్రాంతి గర్భిణుస్త్రీలకు, స్త్రీలకు సంబంధించిన సమస్యలకు.. జనరల్, క్రిటికల్ కేర్ వైద్య నిపుణుడు డాక్టర్ అక్కినేని లోకేష్ జ్వరం, బీపీ, షుగర్, కీళ్ల నొప్పులు, గుండె సంబంధిత సమస్యలకు శిబిరంలో చికిత్సలు అందిస్తారన్నారు. అవసరమైన వారికి ఉచితంగా షుగర్ పరీక్షలు, గుండెకు సంబంధించిన ఈసీజీ పరీక్షలు ఉచితంగా చేసి మందులు అందజేస్తామని తెలిపారు.

విప్‌ను కలిసిన కమిషనర్

మణుగూరురూరల్: మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పినపాక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రేగా కాంతారావును నూతనంగా బాధ్యతలు చేపట్టిన మణుగూరు మున్సిపల్ కమిషనర్ ఎం.ఉమామహేశ్వరరావు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిషనర్ ఎమ్మెల్యే రేగా కాంతారావుకు పూలమొక్క అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావుకు ఎమ్మెల్యే రేగా శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ ఏఈ సత్యనారాయణ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం



దమ్మపేట: చిరుధాన్యాల ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది

మణుగూరురూరల్: సమితిసింగారం గ్రామపంచాయతీలోని అశోక్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పోషణ పక్వాడ నిర్వహించారు. గర్భిణులకు సీమంతలు చేశారు. సర్పంచ్ బచ్చల భారతి మాట్లాడారు. సీడీపీఓ జయలక్ష్మి, ఎంపీటీసీ రమ్య, వార్డ్ మెంబర్ నరసింహారావు, అంగన్‌వాడీ టీచర్, ఆశావర్కర్లు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

దమ్మపేట: ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శనివారం పోషణ్‌పక్వాడ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండలపరిధిలోని పట్వారిగూడెం రైతువేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి స్వర్ణలత లెనీనా పాల్గొని మాట్లాడారు. మిల్లెట్‌ఫుడ్, పోషకాహార అవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా చిరుధాన్యాలతో తయారు చేసిన వివిధ ఆహార పదార్థాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రసాద్, జెడ్పీటీసీ సభ్యుడు పైడి వెంకటేశ్వరరావు, సీడీపీఓ జ్యోతి, వైస్ఎంపీపీ మల్లికార్జునరావు, సర్పంచ్ మొగిలి అంజలి, ఉపసర్పంచ్ నాగయ్య. దొడ్డాకుల రాజేశ్వరరావు, కోయ్యల అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

అశ్వారావుపేటరూరల్: మండల పరిధిలోని ఊట్లపల్లి, అచ్యుతాపురం, జమ్మిగూడెం గ్రామాల్లో శనివారం పోషకాహారంపై అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఆయా కేంద్రాల్లో పోషణ అభియాన్ కార్యక్రమాల్లో భాగంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు చిరు ధాన్యాలతో తయారు చేసిన పోషకాహారాన్ని అందించారు. అలాగే పోషకాలు అధికంగా ఉండే ఆహారం, కూరగాయాలను ప్రదర్శించి, గ్రామాల్లో అవగాహన ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమాల్లో సూపర్‌వైజర్ వరలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్ బండారు కేధారేశ్వరి, ఆయాలు పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లి: పంచాయతీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో సీడీపీఓ నిర్మలాజ్యోతి పాల్గొన్నారు. చిరుధాన్యాల అవశ్యకతను వివరించారు. సీమంతాలు, అన్నప్రాసనలను జరిపించారు. జెడ్పీటీసీ సభ్యురాలు భారత లాలమ్మ, ఎస్సై షాహీన, ఎంపీటీసీ కృష్ణారెడ్డి, మండల కో–ఆప్షన్ సభ్యుడు బుడేన్, ఉప సర్పంచ్ పర్సావెంకటేశ్వర్లు, కార్యదర్శి ఖాదర్ పాల్గొన్నారు.

ప్రధాని దిష్టిబొమ్మ దహనం

కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో మోదీ దిష్టి బొమ్మను శుక్రవారం పలు ప్రాంతాల్లో దహనం చేశారు. కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయడాన్ని నిరసిస్తూ.. రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరలకు ఈ ఆందోళన కార్యక్రమాలను చేపట్టారు. బీజేపీ పిరికిపంద చర్యలకు నిదర్శనమే రాహుల్‌పై అనర్హత వేటు అని ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు అభిప్రాయపడ్డారు. పలువురు పార్టీ, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. –సాక్షి నెట్‌వర్క్



మణుగూరుటౌన్: అంబేద్కర్ సెంటర్‌లో మోదీ దిష్టబొమ్మతో కాంగ్రెస్ నాయకులు



బూర్గంపాడు: సారపాకలో మోదీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



అశ్వారావుపేట: ప్రధాని దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు